https://www.sreechakranews.com


# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 332 | కర్నూలు | మంగళవారం, 16 ఏప్రిల్ 2024 | పేజీలు 9 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad





## సుప్రీంలోనూ.. కేజ్రీకి దక్కని ఊరట

- అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా
- సమాధానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు

2

## దోపిడీ దొంగల రాజ్యంగా జగన్ పాలన

ఇసుక తదిర మాఫియాల రాజ్యం

విమర్శలకు పదను పెట్టిన షర్మిల

2

# ఆదరణ చూసి.. ఓర్వకలేక దాడులు

- ప్రజాశీర్వాదంతో ప్రాణాలతో బయటపడ్డా
- ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే ఒకరోజు విశ్రాంతి తరవాత బస్సుయాత్ర ప్రారంభం
- కేసరపల్లి వద్ద ఆతర ప్రారంభించిన జగన్
- భారీగా తరలి వచ్చి పరామర్శించిన నేతలు



బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారని,రాయి దాడి ఘటనపై సీఎం జగన్ తొలిసారి స్పందించారు. విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద తనను కలిసిన కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారన్నారు.

- శ్రీచక్రన్యూస్, విజయవాడ

2

# జగన్ చీకటి పాలనను తరిమి కొడదాం

- చంద్రబాబు అభివృద్ధి పాలన తెచ్చుకుందాం
- నంద్యాల ప్రచారంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**నంద్యాల,ఏప్రిల్15(శ్రీచక్ర):**

మూడు రాజధానుల పేరుతో సీఎం జగన్ రెడ్డి రైతులను నట్టేట ముంచారని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం నాడు నందికొట్కూరు పటేల్ సెంటర్‌లో స్వర్ణాంధ్ర సాకార యాత్ర సభ నిర్వహించారు. ఈ సభకు తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ చీకటి పాలన కావాలో... చంద్రబాబు అభివృద్ధి కావాలో జనం ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాయలసీమ అన్నదాత, జలదాత నందికొట్కూరు అని చెప్పారు. సొంత బాబాయిని హత్యచేసిన వారిని జగన్ కాపాడుతున్నారని మండిపడ్డారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి జగన్ గెంటేశాడన్నారు. లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగుల పొట్టకొట్టారని విరుచుకుపడ్డారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్ వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజాసేవకే పరితపించిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారని అన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి ఎన్టీఆర్‌కు మానస పుత్రికలని తెలిపారు. ఒళ్లు, కళ్లు మూసుకొని జగన్ అరాచక పాలన సాగించారని ధ్వజమెత్తారు. జగన్‌ను ఇంటికి పంపడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. శ్రీశైలం డ్యాం భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్.. ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే 98 జీవో బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి జయ సూర్యను గెలిపించాలని నందమూరి బాలకృష్ణ కోరారు.



# అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన

- మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ
- జగన్ విధ్వంస పాలనతో వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్
- సలహారులతో రాష్ట్ర ఖజానా లూటీ
- రాజాం సభలో విమర్శలు గుప్పించిన చంద్రబాబు

**విజయనగరం, ఏప్రిల్15(శ్రీచక్ర) :**

నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. అదికారంలోకి రాగానే తొలుత చేపట్టే పని అదేనిన అన్నారు. మహిళలను ఆదుకునేందుకు కూడా తక్షణ కార్యాచరణ చేస్తామని అన్నారు. జగన్ హయాంలో విద్యుత్, నిత్యవాసర ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సలహాదారుల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు.



వారికి ఇచ్చే డబ్బుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 25వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు రూ.25 వేలు ఇస్తాం. వెనుకబడిన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్' అని చంద్రబాబు కీలక ప్రకటనలే చేశారు. 'ఉత్తరాంధ్రలో 35 సీట్లు గెలుస్తాం. టీడీపీ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. జగన్... జే..గన్ రెడ్డి. జగన్ అబద్దాలు అద్భుతంగా చెబుతాడు. జగన్ అబద్దాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేశారు. జగన్ అంతా రివర్స్ పాలనే. ▶ **(మిగతా 2వ పేజీలో..)**



# సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

- అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా
- సమాధానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర):**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢ్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజ్రీవాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

# దోపిడీ దొంగల రాజ్యంగా జగన్ పాలన

- ఇసుక తదితర మాఫియాల రాజ్యం
- విమర్శలకు పదును పెట్టిన షర్మిల



**చిత్తూరు,ఏప్రిల్15(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీ రాజ్యంగా మారిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ హయాంలో దొంగల రాజ్యం, రౌడీల రాజ్యం, హత్య రాజకీయాల రాజ్యంగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన మద్యం మాఫియా పెట్రేగిపోతుందని విరుచుకు పడ్డారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేదని మండిపడ్డారు. పలమనేరులో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. పలమనేరు ఎమ్మెల్యేపై షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాఫీయా అంట కదా అని స్థానికులను అడిగారు. నియోజక వర్గంలో కనిపించర కదా..? ఓటేసి గెలిపిస్తే నెత్తి మీద టోపీ పెట్టాడన్నారు. ఇసుక, మట్టి మాఫియాకి అడ్డూ అదుపు లేదు. నదిలో ఇసుక లేకుండా మాయం చేశాడట కదా..? మళ్ళీ ఓటేస్తే పలమనేరు ప్రజలను అమ్మేస్తాడు. కౌటిల్య నదిలో ఇసుక దోచేశారు. కౌటిల్య ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కట్టించారు. ప్రాజెకులో ఇసుక తవ్వేసరికి నీటి కొరత ఏర్పడింది. తాగడానికి గుక్కెడు నీళ్ళు లేని పరిస్థితి. పలమనేరుకి ఎమ్మెల్యే తాగునీటి కష్టాలు తీసుకొచ్చాడు. సాగునీరు లేదు.. తాగునీరు లేదు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ఇసుకను కూడా అమ్మేశాడు. మళ్ళీ గెలిస్తే భూములను అమ్మేస్తాడు అని' షర్మిల మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2 లక్షలు రైతు రుణాలు మాఫీ చేస్తాం. మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందజేస్తాం. పేద కుటుంబానికి 5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మిస్తాం. రాష్ట్రానికి 10 ఏళ్ల ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది. 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. మొదటి సంతకం ఉద్యోగాల భర్తీ మీద ఉంటుంది అని' షర్మిల ప్రజలకు హామీనిచ్చారు.

# ఆదరణ చూసి ఓర్వకలేక దాడులు





- ప్రజాశీర్వాదంతో ప్రాణాలతో బయటపడ్డా
- ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే
- ఒకరోజు విశ్రాంతి తరవాత బస్సుయాత్ర ప్రారంభం
- కేసరపల్లి వద్ద ఆతర ప్రారంభించిన జగన్
- భారీగా తరలి వచ్చి పరామర్శించిన నేతలు

**విజయవాడ,ఏప్రిల్15(శ్రీచక్ర) :**

బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారని,రాయి దాడి ఘటనపై సీఎం జగన్ తొలిసారి స్పందించారు. విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద తనను కలిసిన కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసే దాడులు చేస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రాణాపాయం తప్పిందని, మరోసారి అధికారంలోకి వస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు. తనను ఎలాంటి దాడులు ఆపలేవన్నారు. ప్రజల మద్దతుతో మరింత ముందుకెళ్తానన్నారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని జగన్ చెప్పారు. ధైర్యంతో ముందడుగు వేద్దామని కార్యకర్తలతో పేర్కొన్నారు. దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. ప్రజల ఆశీస్సులతోనే దాడి నుంచి తప్పించుకోగలిగానని తెలిపారు. ఒకరోజు విరామం తరువాత సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రను కొనసాగించారు. నవరత్న పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ న్యాయం జరిగిందనీ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని, ధైర్యంగా అడుగులు ముందుకేద్దామని వైసిపి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. విజయవాడలో రాయి దాడి తర్వాత డాక్టర్ల సూచనతో ఒకరోజు విశ్రాంతి తర్వాత బస్సు యాత్రను ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించారు. గాయమైన జగన్‌ను పరామర్శించేందుకు కేసరపల్లి క్యాంపునకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిపై హత్యాయత్నం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు. వైసిపి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణచూసి తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడ్డారని ముఖ్యమంత్రితో అన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్లే అదృష్టవశాత్తూ ఈ దాడి నుంచి సీఎం తప్పించుకున్నారన్నారు. ఇలాంటి దాడులు ఆపలేవని ముఖ్యమంత్రి నేతలతో అన్నారు. దేవుడు దయ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని నాయకులతో అన్నారు. ధైర్యంగా అడుగులు ముందుకేద్దామన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వైసిపిలో చేరిన టిడిపి నాయకులుమైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్, హజ్ కమిటీ మాజీ ఛైర్మన్ అహ్మద్ హుస్సేన్, టిడిపి అధికార ప్రతినిధి ముస్తఫా మోమిన్, కర్నూలు జిల్లా తాలిమీ బోర్డు అధ్యక్షులు ముఫ్తీ నూర్ మహ్మద్, మహ్మద్ ఇలియాస్ వైసిపిలో చేరారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి (వైసిపి) వారిని స్వాగతించగా సిఎం వైసిపి కండువాలు వేసి ఆహ్వానించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు (అలియాస్ బుజ్జి), నందిగామ ఎఎంసి మాజీ ఛైర్మన్ వ్వడెలి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఛైర్మన్ వై.రామారావు, గోడపాటి బూరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ కరీముల్లా, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ అధ్యక్షురాలు డాక్టర్ షేక్ హసీనా, కొమ్ము విజయరాజు చేరారు. ఎంపి కేశినేని శ్రీనివాసరావు (నాని), నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గన్నారు. పెనమలూరు నియోజకవర్గ టిడిపి నేతలు దేవినేని గౌతమ్, చలసాని పండు కుమార్తె చలసాని స్మిత, బిసివై పార్టీ నుంచి కె.ఉమావల్లియాదవ్, మాదిగ హక్కుల కమిటీ ఫౌండర్ గురివిందపల్లి చిట్టిబాబులు వైసిపిలో చేరారు. వీరిని మంత్రి జోగి రమేష్ ఆహ్వానించారు.వైసిపి శ్రేణుల సందడికేసరపల్లి నుంచి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు గన్నవరంలో వేలాది మంది ఘనస్వాగతం పలికారు. యువకులు, మహిళలు సందడి చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆధ్వర్యంలో గన్నవరం, ఉంగుటూరు మండలాల నుంచి వాహనాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున గన్నవరం తరలించారు. గాంధీ బమ్మ సెంటర్లో జన సందోహం కనిపించిది. ఉదయం 9.30 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమవుతుందని ప్రకటించినా 11గంటలకు జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దుర్గాపురం, కొత్తపేట సెంటర్లలో రోడ్డుకు ఇరువైపులా జనాలు నిలబడి సందడి చేశారు. వంశీ కార్యాలయం వద్ద వందలాదిమంది జెండాలు చేతబూని నినాదాలు చేశారు. అక్కడ నుంచి గాంధీ బమ్మ సెంటర్ వరకు అడుగడుగునా జనం జేజేలు పలికారు. రోడ్డుకి నాలుగు వైపులా ఉన్న జనాన్ని చూసి అభివాదం చేసేందుకు జగన్ బస్సు పైన చుట్టూ తిరిగారు. వంశీ జనాన్ని చూపించారు.నియోజకవర్గంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న చిన్న అవుటపల్లి, పెద అవుటపల్లి, తేలప్రోలు, జంక్షన్ గ్రామాల్లో కొనసాగిన బస్సు యాత్రలోని సన్నివేశాలే ఇందుకు నిదర్శనం. యాత్రలో ఆద్యంతం ప్రజల నుంచి స్వాగతం లభించడంతో పాటు, మండుటెండను సైతం లెక్క చేయకుండా ముసలిముతక, మహిళలు, యువత బ్రహ్మరథం పట్టారు. మందుబాబులు రోడ్లపై చిందులు తొక్కారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కేసరపల్లి శిబిరం నుంచి యాత్రను ప్రారంభించారు. గన్నవరంలో వంశీ కార్యాలయం వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. గన్నవరం,ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల గ్రామాలోని ప్రజలు గన్నవరం గాంధీ బమ్మ సెంటర్లో రోడ్డు మీదకు చేరుకున్నారు. దీంతో ప్రతి పాయింట్ వద్ద సీఎం జగన్ బస్సు పై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. వేల మంది జనం జాతీయ రహదారి మీదకు చేరుకునిజేజేలు పలికారు. డీజే సిస్టం వద్ద పాటలకు కుర్రోళ్ళు డాన్సులు వేశారు. జక్కుల నెక్కలం గ్రామానికి చెందిన యువతులు సెంటర్లో డాన్స్ చేస్తూ అందరినీ అలరించారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.30 గంటలకు గన్నవరం చేరుకోవాల్సి ఉండగా 11 గంటలు దాటాక చేరుకున్నారు. 12 గంటలకు చిన అవుటపల్లి బస్సు యాత్ర చేరింది. అక్కడ జగన్ బస్సు దిగి ఓ వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున జనాలు కదిలి వచ్చి రోడ్లపై బారులు తీరడంతో ఉదయం నుంచే నిర్దేశిరచిన షెడ్యూల్ కంటే చాలా ఆలస్యంగా యాత్ర కొనసాగింది. అయినప్పటికీ ప్రజలు ఏ మాత్రం విసిగి పోకుండా ఓపికతో వేచిచూశారు. పోలీసులు భారీ బందోబస్తు చేశారు. రోప్ పార్టీ జనాన్ని పక్కకు జరిపేందుకు నానా తండాలు పడ్డారు.

# అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన

▶ (మొదటి పేజీ తరువాయి)

జగన్ పాలనలో ఏపీ భ్రష్టు పట్టిపోయింది. జగన్ ఒక మానసిక రోగి' అని చంద్రబాబు ఆరోపించారు. 'జగన్‌రెడ్డిది విధ్వంస రాజ్యం. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర కబ్జాలతో విలవిలలాడింది. నేను విశాఖను వాణిజ్య రాజధాని చేశాను. డ్రగ్స్, గంజాయి రాజధానిగా జగన్ మార్చాడు. జగన్‌కు విశాఖ మీద ప్రేమ లేదు.. ఇక్కడ సంపద మీదే ప్రేమ. ఉత్తరాంధ్రపై విజయసాయి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?. నేను రాష్ట్రంలో సంపద సృష్టించాను.. జగన్ మాత్రం తన ఇంటికి సంపద పెంచుకున్నాడు. జగన్ చెప్పేని అబద్దాలు.. చేసేవి మోసాలు. గులకరాయి పేరుతో జగన్ డ్రామాలు ఆడుతున్నారు. చేసిన నేరాలను ఇతరులపై తోయడంలో జగన్ దిట్ట' అని జగన్‌పై తీవ్ర స్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు. తారకరామతీర్థ సాగర్‌కు రూ.280 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు, వంశధార ఫేజ్-2కు రూ.420 కోట్లు, నాగావళి-వంశధార లింక్‌కు రూ.145 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలనీ, చేసేవన్నీ మోసాలని ధ్వజమెత్తారు. తెదేపా అధికారంలో ఉంటే 2020లోనే భోగాపురం విమానాశ్రయం పూర్తయి ఉండేదన్నారు. ఏడాదిన్నరలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సేకరించిన భూముల్లో గొడవ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' గిరిజన వర్సిటీ విషయంలోనూ రివర్స్ టెండరింగ్ చేశారు. మా హయాంలో భావనపాడు పోర్టుకు టెండర్లు పిలిచా. మేం చేపట్టిన పనులు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధి చెందేది. విశాఖలో వైకాపా నేతలు భూ కబ్జాలు చేశారు. మేం విశాఖను వాణిజ్య రాజధాని చేశాం. కానీ, వైకాపా ప్రభుత్వం విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని చేసింది. ఇక్కడికి అదానీ డేటా సెంటర్, లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తెచ్చాను. ఎంతో కష్టపడి మెడ్‌టెక్ పార్కు తెచ్చా. వైకాపా ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ తరిమేసింది. ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలి. జగన్‌కు విశాఖ నగరంపై ప్రేమ లేదు.. ఆస్తుల మీదే ప్రేమ. విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?' అని చంద్రబాబు ప్రశ్నించారు. పేద ప్రజల బాగు కోసమే నా ఆవేదన. నా బాధ. జగన్ వచ్చాక ఎస్సీలు, ఎస్టీలకు అన్యాయం జరిగింది. నాపై తప్పుడు కేసులు పెట్టారు.. వేధించారు. రాళ్ల దాడి కూడా చేస్తున్నారు. నేను అరెస్టయ్యాననే బెంగతో 203 మంది ప్రాణాలు వదిలారు. ఆ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తి పవన్ కల్యాణ్. మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. అందరం కలిసి రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం. నా అనుభవం ఉపయోగించి రాష్టాన్ని అభివృద్ధి చేస్తా. సంపద సృష్టించాలి.. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. వైకాపా పాలనలో ప్రజల ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ వేస్తా. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తా' అని చంద్రబాబు అన్నారు.

# ఎలక్టోరోల్ బాండ్లపై మోడీ సుద్దులు

- అవినీతి బయటపడంతో వరుస ఇంటర్వ్యూలు
- మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర) :**


లోక్ సభ ఎన్నికలు -2024కు ముందు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో పట్టుబడినందుకే ప్రధాని ఇంటర్వ్యూలు ఇస్తున్నారని రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ఎలక్టోరల్ బాండ్‌లలో పేరు, తేదీ తప్పనిసరిగా ఉంటాయని, వాటి ఆధారంగా ఎప్పుడు బాండ్ ఇచ్చారో తెలుసుకోవచ్చని అన్నారు. ముందుగా దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకున్నాక నేతలు డబ్బులు సంపాదిస్తారని విమర్శించారు. ఆ తర్వాత చర్యలు ఆగిపోతాయని వెల్లడించారు. ఎన్నికల్లో నల్లధనం వినియోగంపై చాలా కాలంగా చర్చ జరుగుతోందని ఎన్నికల్లో ఖర్చును ఎవరూ కాదనలేరని ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అన్ని పార్టీలు ఎన్నికల విరాళాలు తీసుకుంటాయని చెప్పారు. నల్లధనాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఎలక్టోరల్ బాండ్ల విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బ్లాక్ మనీని నిర్మూలించేందుకు పెద్ద నోట్లను నిషేధించామని ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల విరాళాలకు సుప్రీంకోర్టు రూ.20వేలు పరిమితి విధించిందని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల ముంగిట సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ ఆ పథకాన్ని కొట్టివేసింది. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టానికి ఎలక్టోరల్ బాండ్లు వ్యతిరేకమని పేర్కొంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ఆ బాండ్ల విలువ, వాటిని స్వీకరించిన వారి వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది.

# రాష్ట్రంలోనే మొట్టమొదటి అంధుల డిజిటల్ లైబ్రరీ కర్నూలు జిల్లాలో ఏర్పాటు

- డిజిటల్ లైబ్రరీ ద్వారా అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూలు, ఏప్రిల్ 15(శ్రీచక్ర):**

రాష్ట్రంలోనే మొట్టమొదటిదిగా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. సోమవారం స్థానిక బి క్యాంప్ క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వివిధ నిధుల నుండి ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణలో అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ను జిల్లా కలెక్టర్ డా జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా అందరికీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. దృష్టి లోపం ఉన్న వారికైనా, ఫిజికల్లీ చాలెంజ్డ్ వారికైనా చదువుకునే పుస్తకాల నుండి, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల నుండి, సాహిత్య పుస్తకాల నుండి మిగిలిన వారిలాగే జ్ఞానం




పొందాలన్న ఒక మంచి సంకల్పంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి డిజిటల్ లైబ్రరీలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా పుస్తకాలను ఆడియో రూపంలో విని చదువుకోవచ్చుననే విషయం గురించి తెలుసుకోవడం ఇది మొదటిసారని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా మనం ఇతరుల కంటే ఎందులో కూడా తక్కువ కాదనే భావన కల్పించుట కొరకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే విధంగా ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషపడుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.. ఇటువంటి వాటిని ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం కోసం తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా చాలామందికి ఈ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని కలెక్టర్ తెలిపారు. వివిధ రకాల దివ్యాంగులకు కొత్త సాఫ్ట్వేర్ లు, కొత్త వ్యవస్థలు ఏవైనా ఉన్నా వాటి గురించి తెలుసుకొని ఎవరికి ఎవరికైతే అవసరమో, ఎన్ని రకాల అవసరాలు ఉన్నాయో వాళ్ళందరికీ కూడా ఏం చేయగలుగుతామో తప్పకుండా చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. తొలుత అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ లోని కిబో ఎక్స్ఎస్, ఎల్ఈఎక్స్ ఎయిర్ అనే పరికరాలను పరిశీలిస్తూ వాటిని ఏ విధంగా ఉపయోగించాలి, ఆడియో ఔట్పుట్ ఏ విధంగా వస్తుంది తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం డిజిటల్ లైబ్రరీ కు అవసరమయ్యే 6 కంప్యూటర్లను కూడా అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, సిపిఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్ప రాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘవయ్య, విశ్వనాథ్ రెడ్డి, కిబో పరికరం శిక్షకుడు తనూజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం - ఒకరి అరెస్టు




**పెద్దకడబూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని హెచ్ మురవణి సమీపంలో నాల్గవ మైలు రాయి వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం 10 బాక్సుల పట్టుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ ఘటనలో మొట్రు ఈరన్న అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, నిందితుడిని కోర్టులో హాజరు పరచగా, అక్కడి జడ్జి రిమాండ్ కు ఆదేశించినట్లు తెలిపారు. పట్టుకున్న కర్ణాటక మద్యం విలువ రూ. 60 వేలు ఉంటుందని ఎస్ఐ వెల్లడించారు.

## అపరిశుభ్రతను పంచాయతీ పట్టించుకోదా!



**పెద్దకడబూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరులోని 2వ వార్డులో మఠం సమీపంలోని చేతిపంపు చుట్టుపక్కల ఉన్న అపరిశుభ్రతను గ్రామ పంచాయతీ పట్టించుకోదా అంటూ కాలనీవాసులు సోమవారం వాపోయారు. చేతిపంపు చుట్టూ చెత్తాచెదారంతో నిండిపోయిందని, చేతిపంపు నుంచి వచ్చే నీరు అక్కడే నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. అలాగే ఇక్కడ ఉన్న అపరిశుభ్రతలో పందులు దొర్లాడడంతో పారిశుద్ధ్య పూర్తిగా లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ రామాంజనేయులు స్పందించి, ఇక్కడి అపరిశుభ్రతను తొలగించి తమను రోగాల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

## బీసీలంతా ఏకమై అత్యధిక మెజార్టీతో బాలనాగిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం

- బాలనాగిరెడ్డి కుటుంబం పై టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి విమర్శలు చేసే ముందు గతాన్ని మర్చిపోవద్దు
- వైఎస్. జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ద్వారా నే రాఘవేంద్ర రెడ్డి కి గుర్తింపు
- వై. బాలనాగిరెడ్డి చేసిన అభివృద్ధిని వివరించేందుకు మేము సిద్ధం
- రాఘవేంద్ర రెడ్డి పై మండిపడ్డ మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర



**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

మే 13న జరిగే ఎన్నికల్లో మా బీసీ సోదరులంతా ఏకమై మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని నాల్గవ సారీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంత్రాలయంలోని బీసీ సోదరులందరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం టీడీపీ తరుపున అభ్యర్థి గా నిలబడిన రాఘవేంద్ర రెడ్డి మా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల పై విమర్శలు చేసే ముందు తన గతాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఎందుకంటే మాధవరం రామిరెడ్డి గత 10 సంవత్సరాలుగా ప్రజా రాజ్యం, టీడీపీ పార్టీల్లో ఉన్న ఎక్కడా కూడా గుర్తింపు రాలేదు. వైఎస్సార్సీపీ లోకి చేరిన వెంటనే మా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల సహకారంతో జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ పదవి కేటాయించడంతోనే నీకు ఇంత గుర్తింపు వచ్చిందని గతాన్ని మరచి విమర్శలు చేయకూడదని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాఘవేంద్ర రెడ్డి గతంలో ఆస్తి ఎంత ఇప్పుడు నీ ఆస్తి ఎంత నువ్వు ఏ పార్టీ లో డబ్బులు సంపాదించుకున్నావో గుర్తు లేదు నీకు అంటు మండిపడ్డారు. వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర మాట్లాడుతూ, విమర్శలు చేయడానికి కూడా ఓ పద్ధతి ఉంటుందని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గంలో ఎంతో మంది బీసీ సోదరుల ను ప్రజా ప్రతినిధులు గా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## వాలెంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు





**పెద్దకడబూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని నౌలేకల్, మేకడోణ, పెద్దకడబూరు గ్రామాలలో వాలెంటీర్లు మూకుమ్మడిగా సోమవారం ఆయా గ్రామాల సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా పత్రాలను అందజేశారు. నౌలేకల్ గ్రామంలో శశికళ, రుక్మిణి, ఈరమ్మ, ఉసేన్ బాషా తమ వాలెంటీర్ పోస్టులకు పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణికి రాజీనామా పత్రాలను అందజేశారు. అలాగే మేకడోణ గ్రామంలో మొత్తం ఏడుగురు వాలెంటీర్లు గ్రామ సచివాలయానికి వెళ్లి రాజీనామా పత్రాలను సమర్పించారు. పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం - 1లో ఏడుగురు, సచివాలయం - 2 కింద 12 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి దస్తగిరిలకు అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వాలెంటీర్లు మాట్లాడుతూ తమ సేవలపై మొదటి నుండి ప్రతిపక్ష పార్టీలు అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఎన్నికల కోడ్ ను సాకుగా చూపుతూ తమను పింఛన్ల పంపిణీ మరియు ఇతర ప్రభుత్వ సేవలకు దూరంగా ఉంచడంపై మనస్తాపం చెంది తమ వాలెంటీర్ పోస్టులకు రాజీనామాలు సమర్పించినట్లు వెల్లడించారు.

## మాధవరంలో టీడీపీకి షాక్..

- టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరిన పలు కుటుంబాలు
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**



మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో టీడీపీ కి షాక్ తగిలింది. సోమవారం మాధవరం గ్రామానికి చెందిన రాజశేఖర్, వినోద్, అయ్యప్ప, బాగుడొ, నాగరాజు, గురవయ్య, భీమ, గిరీ, వీరేష్, నాగరాజు తో పాటు పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలు టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లోకి చేరిన వారందరూ టీడీపీ సభ్యత్వం కు కూడా రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గెలుపు కు తమ వంతు కృషి చేస్తామని వై. సీతారామిరెడ్డి అన్న గారికి హామీ ఇచ్చారు.

## సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలన



- భద్రత ఏర్పాట్ల పై పోలీసు అధికారులకు పలుసూచనలు, సలహాలు
- ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్

**కర్నూలు, ఏప్రిల్ 16(శ్రీచక్ర):**

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఇందులో భాగంగా కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలైనా గార్గేయపురం గ్రామం, పి. రుద్రవరం గ్రామాలను సందర్శించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఎస్సై ఎసి. పీరయ్య, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ





- సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి

**పెద్దకడబూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

వైసీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పెద్దకడబూరు మండలంలో దూసుకుపోతున్నారు. సోమవారం పెద్దకడబూరు మండలంలోని తారాపురం గ్రామంలో వైసీపీ సీనియర్ నేత భీమ్ సేనరావు కౌశిక్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, రఘురామ్, రామాంజనేయులు, గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలని, మంత్రాలయంలో నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని, ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తర్వాత మోసం చేసే నైజం చంద్రబాబుది అని ప్రజలకు చెప్పారు. వైసీపీకే ఓటు వేస్తామని అవ్వాతాతలు వైసీపీ నేతలకు హామీ ఇచ్చారు. టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు పుట్టుకొస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బజారి, రామిరెడ్డి, వన్నూర్ స్వామి, నాగప్ప, ప్రసాద్, యోగేంద్ర, సుధాకర్, ఆనందు, లోకయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే టీడీపీ రావాలి





- చంద్రబాబు సీఎం కావాలి
- టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి , చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ జిల్లా పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా పాలకుర్తి తిక్కారెడ్డి కి కర్నూలు జిల్లా టీడీపీ పార్లమెంటు అధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యకర్తలు, బీసీలు అంత ఐకమత్యంతో కలిసి దృఢ సంకల్పంతో పని చేయాలని, బీసీలంతా కలిసి అహంకార మదం ఉన్న బాలనాగిరెడ్డి ని గద్దె దించాలని అవసరమైతే వైఎస్ఆర్సిపి పార్టీ వాళ్ళను ఆహ్వానించి కలుపుకొని మరింతగా పనిచేసి తెలుగుదేశం పార్టీని జెండా ఎగురవేసి అధికారంలోకి తీసుకువస్తామని, అని అన్నారు. మంత్రాలయం నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యే అభ్యర్థ రాఘవేంద్ర రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత పాలకుర్తి తిక్కారెడ్డి దే అని తెలియజేశారు. సూపర్ సిక్స్ తో ప్రజల దగ్గరకు వెళ్లి విజయం సాధిస్తామని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు అన్నదమ్ముల కలిసి పోరాడి తెలుగుదేశం పార్టీ జెండా ఎదురువేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పన్నగా వెంకటేష్, మాధవరం రామకృష్ణారెడ్డి, అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోటేష్ గౌడ్, ఎల్లారెడ్డి,టిప్పు సుల్తాన్, నడిగేని అయ్యన్న, చిన్న బొంపల్లి నరసింహులు, కృష్ణారెడ్డి, మహాదేవ, విజయరామరెడ్డి, ఏబు, రామకృష్ణ, నాగరాజు, బీమా,తిక్క స్వామి గౌడ్,రవికుమార్, ఐ టీడీపీ సభ్యులు నాగేష్ నీలకంఠ చిదానంద తదితరులు పాల్గొన్నారు.




# అందరూ కలిసికట్టుగా పని చేయండి

- మంత్రాలయంలో అత్యధిక మెజార్టే లక్ష్యం
- టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

జరిగే ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేయాలని టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంత్రాలయంలోని నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం సాయంత్రం పాతవూరు లో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాల ను గురించి వివరించారు.ఈ సారి జరుగు ఎన్నికల్లో మా సోదరుడు స్థానిక ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత మూడు పర్యాయాలుగా వచ్చిన మెజారిటీ కంటే ఈ సారి అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకు ముందు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద కు వచ్చిన వై. సీతారామిరెడ్డి కి, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు జి. భీమారెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి కి ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్ శెట్టి శాలువ కప్పి సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ వర్మ , మండల నాయకులు పెట్రోలు బంక్ శీనన్న, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ముఖ్య నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి బాలనాగిరెడ్డిని గెలిపించండి



**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

మరోసారి మా సోదరుడు వై. బాలనాగిరెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీసీనియర్ నేత, టిటిడి పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని పాత ఊర్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మూడు సార్లు ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డిని గెలింపించారని నాల్గోసారి కూడా గెలిపించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ భీమిరెడ్డి, ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ భీమయ్య, వైకాపా నాయకులు మల్లికార్జున, వికేసి రఘు, పతాంజలి రవి, జనార్దన్ రెడ్డి, శివప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డికి శుభాకాంక్షలు

- జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న



**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

నూతనంగా కర్నూలు జిల్లా పార్లమెంటు అధ్యక్షులుగా ఎన్నిక్కైన సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి కి మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ లక్ష్మన్న కర్నూలు టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇంతవరకు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా ఉండి పదవికి వీడ్కోలు పలికిన బీటీ నాయుడు తో కలిసి టీడీపీ అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

## నాలుగు గంటల వ్యవధిలోనే వైసీపీని వీడి సొంత గుడికి చేరిన మాధవరం గ్రామ టిడిపి కార్యకర్తలు







**మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) :**

మంత్రాలయం మండలం మాధవరం ప్రజలు సోమవారం ఉదయం వైసీపీలోకి చేరి తిరిగి సాయంత్రం నాలుగు గంటల లోపే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. మన ఊరి వ్యక్తి ని ఎమ్మెల్యే చూడటం మాకు గర్వకారణం, అదే మా లక్ష్యంగా పెట్టుకొని వైసీపీని వదిలి మరల సొంతగూటికి రావడానికి మేము సంసిద్ధమయ్యాం అంటూ.. గౌరవయ్య, బాగోడి, లక్ష్మన్న, గిరి, ఆటో నాగరాజు, నాగరాజు మాట్లాడటం జరిగింది. మంత్రాలయం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేందర్ రెడ్డి వారికి సాదరంగా తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఈ ఏడాది వర్షాలే.. వర్షాలు

- 106 శాతం వర్షపాతం నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా

**న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర):**

భారత వాతావరణ శాఖ ప్రస్తుతం ఎండలతో విలవిల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు సీజన్‌లో అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. లానినా పరిస్థితుల కారణంగా ఎక్కువ మోతాదులో వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య నాలుగు నెలల కాలానికి గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నాలుగు నెలల దీర్ఘకాల సగటు వర్షపాతం 87 సెంటీమీటర్లతో పోల్చితే.. వచ్చే నైరుతి రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం దేశంలో నమోదవ్వవచ్చుని ఐఎండీ అంచనా వేసింది. ఈ విషయాన్ని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ సోమవారం వెల్లడించారు.

# సంక్షేమం అభివృద్ధి బిజెపి మేనిఫెస్టో లక్ష్యం

- దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ ప్రధాని కావాలి
- డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే దేశ అభివృద్ధి సాధ్యం
- ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గూడూరు అభివృద్ధికి కృషి చేస్తా
- తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వరప్రసాదరావు

**గూడూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

పేద ప్రజల సంక్షేమం-అభివృద్ధే బిజెపి ప్రభుత్వ మేనిఫెస్టో లక్ష్యమని ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మేనిఫెస్టోను ప్రకటించారని తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలు అనుసరించే విధంగా ఉన్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తిరిగి ఐదు సంవత్సరాలు ఉచితంగా రేషన్ పంపిణీ, ఐదు లక్షల రూపాయలు ఉచిత వైద్యం, యువతకు లక్షల ఉద్యోగ అవకాశ కల్పన, రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు మేనిఫెస్టో రూపొందించారు. పేదలు, మహిళలు, రైతులు, యువత అభివృద్ధి చెందితే దేశ అభివృద్ధి చెందుతుంది అనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలో జరిగే పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చారని, వృద్ధులకు ఇంటికే రేషన్ పంపిణీ చేస్తారని మేనిఫెస్టోలో ప్రకటించారని ఎంపీ అభ్యర్థి తెలిపారు. దేశంలో 75 శాతం మంది ప్రయోజనమే లక్ష్యంగా పీఎం కిసాన్ నిధి కింద 6000 లు అందిస్తున్నారన్నారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత సంక్షేమంగా అభివృద్ధి పథంగా మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యున్నత దేశంగా నేడు కీర్తిభవిస్తుందని భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. భారతదేశంలో సరికొత్త అధ్యయనానికి నాంది పలుకుతూ మోడీ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకొని భారత దేశ గౌరవాన్ని ఆర్థిక స్థితిని ఎంతో ఉన్నతంగా తీసుకువెళ్లారని ఆయన అన్నారు. దేశ భద్రత పైన ఉగ్రవాదాన్ని నిరోధించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు ఉండకూడదని 370 ఆర్టికల్ రద్దు చేశారని పదేళ్ల కాలంలో దేశానికి విదేశాలలో ఎంతో మంచి పేరు వచ్చిందని ఆర్థిక స్థితి 11 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఎంతో క్రమశిక్షణతో కూడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని నాకు ఎంపీ అవకాశం కల్పించిన బిజెపి పార్టీకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తిరుపతి పార్లమెంటరీ నుంచి నన్ను గూడూరు నియోజకవర్గం నుంచి పాశం సునీల్ కుమార్ ను గెలిపించి గూడూరు నియోజకవర్గ తిరుపతి పార్లమెంటరీ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణ నాయుడు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు జనసేన నాయకులు, పెటేటి చంద్రనిల్, మన్నెం శ్రీనివాసులు, యారం సుబ్బయ్య, వినేష్,నిరంజన్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్తపట్నం నుండి మేరిగ.మురళి ప్రచారం ప్రారంభం

- మేరిగ మురళి ప్రచారంను విజయవంతం చేయాలి

**కోట, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**



గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ.మురళి మొట్ట మొదటి ప్రచార కార్యక్రమంను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నుండి ప్రారంభించనున్నట్లు మాజీ జడ్పిటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మాజీ జడ్పిటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కోట మండలంలో మొదటగా కొత్తపట్నం నుండి ప్రారంభించి అనంతరం తదితర గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో మమ్మురంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మరెన్నో సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చైతన్యవంతం చేస్తామని తెలియజేశారు.అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ పార్టీని ఎంపిక చేసుకుని రాష్ట్రంలో మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నే నియమించుకుంటారని చెప్పారు.గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ.మురళి అన్న ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు,వైసీపీ అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# మేరిగ మురళి అన్న గెలుపు కోసం మేము సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేసిన 35 మంది వాలంటీర్లు





**గూడూరు రూరల్, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

అభినందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చేవూరు గూడూరు మున్సిపల్ పరిధిలోని 35 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను మున్సిపల్ కార్యాలయంలో అందజేసిన అనంతరం గూడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నివాసానికి చేరుకున్నారు. మేరిగ మురళీధర్ విజయం కోసం ఎన్నికల్లో కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు చెప్పారు. దీంతో సీనియర్ నేత చేవూరు విజయ మోహన్ రెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు వాయుగండ్ల నాగరాజు, కాంగ్ర నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, మాజీ చైర్ పర్సన్ కొట్టు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీలను భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు రాజీనామాలు చేయిస్తున్న వైసీపీ ప్రభుత్వం

- పాశం సునీల్ కుమార్





**గూడూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను బెదిరింపులకు గురి చేసి రాజీనామాలు చేయిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఆరోపించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను బెదిరించి రాజీనామా చేయిస్తుందని, ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు టిడిపి అధికారంలో రాగానే పదివేల రూపాయల గౌరవ వేతనం అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఎవరు కూడా వైసిపి నాయకుల బెదిరింపులకు భయపడకుండా బలవంతపు రాజీనామాలు వాలంటీర్లు చేయొద్దని మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మీ వాలంటరీ ఉద్యోగాలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, వెంకటేశ్వరరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మేరిగ మురళి అన్నని ఆదరించండి





**వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి**

**కోట, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మేరీగ.మురళి అన్న ను ఆదరించాలని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలో పట్టణ పరిధిలో రాబోయే ఎన్నికల్లో మేరీగ.మురళి ని గెలిపించాలని ప్రతి ఒక్కరికి కరపత్రాలను అందజేసి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రతిపక్ష పార్టీలు అన్యాయంగా దాడులు జరపడం అన్యాయమన్నారు. లాంటి సంఘటనలన్నీ ప్రజలందరూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని,త్వరలో వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో కోట బిట్టు టు ఎంపీటీసీ అభ్యర్థి షేక్ మొబిన్ భాష ఉన్నారు.

# ఆఫ్ఘాన్ ను ముంచెత్తిన వరదలు

**కాందహార్,ఏప్రిల్15(శ్రీచక్ర) :**

ఆఫ్ఘనిస్తాన్ ను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 33 మంది ప్రాణాలు కోల్పోగా.. 27 మంది గాయపడ్డారు. దేశ రాజధాని కాబూల్‌తో పాటు పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయని రాష్ట్ర ప్రకృతి విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ తెలిపారు. వరదల కారణంగా 600 కు పైగా ఇళ్లు దెబ్బతినగా.. దాదాపు 200 పశువులు చనిపోయాయని తెలిపారు. పశ్చిమ ఫరా, హెరాత్, దక్షిణ జబుల్, కాందహార్ ప్రావిన్సు ప్రాంతాల్లో వరద ప్రభావం ఎక్కువగా ఉండటంతో వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 800 హెక్టార్లలో వ్యవసాయ భూమి దెబ్బతినగా.. 85 కిలోమీటర్లకు పైగా రోడ్లు దెబ్బతిన్నట్లు వెల్లడించారు.

# నరసింగరావుపేట అభివృద్ధి చేసి చూపిస్తా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్

**గూడూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం క్లస్టర్ 4 పరిధిలోని నరసింగరావు పేట నందు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలసి ఒక్క ఛాన్స్ అని రాష్ట్రంను నాశనం చేసిన ప్రభుత్వ పాలన గురించి తెలుపుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలని తెలిపుతూ,బాబు సూపర్ 6 పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందిస్తూ, సైకిల్ గుర్తుపై ఓటువేయాలని కోరుతున్నా మాజీ శాసన సభ్యుల దంపతులు పాశం సునీల్ కుమార్ సంధ్యా రాణి స్థానిక నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య,అరికట్ల మస్తాన్ నాయుడు, ఎండి అబ్దుల్ రహీమ్, ఉమాశంకర్ నాయుడు,కేశవ తదితరులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం ఒక్క ఛాన్స్ అని అందరిని మోసం చేసిందని అన్నారుఅధికారం చేపట్టి నప్పటి నుండి సంపదను దోచుకోవడం చేస్తుందని, ఎదురు తిరిగిన వారిని కొట్టడం, లేదా దొంగ కేసులు పెట్టించి జైలు కి పంపడం లాంటివి చేస్తుంది యువతకు ఉపాధి చూపించక పోవడంతో రాష్ట్రం వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా చెడు వ్యాసనాలకు అలవాటు పడుతున్నారు.కావున రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి కూటమి ని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ ఛైర్మెన్ కనుమూరు హరి శ్చ%శీ%ద్ర రెడ్డి,ఇశ్రాయేలు కుమార్, శివకుమార్, మోహన్ రావు, వెంకటేశ్వర్లు నాయుడు,మహిలలు లీలావతి, శ్రీదేవి,కల్పన, గురవమ్మ, బిజెపి నాయకులు బాలకృష్ణ నాయుడు, గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు చంద్ర శేఖర్, ఇంద్రవర్ధన్, చంద్రనీల్,తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు రవీంద్ర భారతిలో చిన్నారుల పట్టభద్రుల మహోత్సవం






**ఏలూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

అంతర్జాతీయ స్థాయిలో ఒలింపియాడ్ సంస్థ నిర్వహించిన పరీక్షలలో ఇండియాలోని ఆంధ్రప్రదేశ్ ఏలూరు కు చెందిన నెల్లూరు రవీంద్ర భారతి విద్యార్థులు 25 గోల్డ్ మెడల్స్ సాదించటం గర్వకారణమని ప్రభుత్వ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జీ ప్రసన్నకుమారి అన్నారు. ఏలూరు నగరంలోని చలసాని గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవం , చిన్నారుల పట్టభద్రుల మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జీ ప్రసన్నకుమారి, ఆంధ్ర హాస్పిటల్ జనరల్ సర్జన్ ఎం శర్వాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా యూకేజీ పూర్తి చేసుకుని మొదటి తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం ఒలంపియాడ్ లో ఉత్తీర్ణత సాధించి గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మొదటి మెట్టు అయిన పాఠశాలల స్థాయి నుంచే మెళుకువలు నేర్పించడంలో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల పూర్తిస్థాయిలో సక్సెస్ అయిందని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ శివారెడ్డి, డీన్ శ్రీకాంత్, ఏజీ యం దేవేంద్ర, ప్రిన్సిపాల్ టి. శిరీష ఫాయిజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జోగన్నపాలెంలో టిడిపికి ఎదురు దెబ్బ



**దెందులూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

దెందులూరు మండలం జోగన్నపాలెంలో తెలుగుదేశం పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన పన్నెండు కుటుంబాలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ నాయకులను సైతం ఆకర్షిస్తున్నాయని గుర్తింపు ఇవ్వగలిగిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పేద ప్రజలకు ఎప్పుడు వెన్నంటే ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ఆశపవ వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కొఠారును మళ్ళీ గెలిపించుకోవాలి

- దెందులూరు మండలంలో కామిరెడ్డి నాని విస్తృత సమావేశాలు



**దెందులూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

కొవ్వలి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాటి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని పాల్గొని నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే 30 రోజుల్లో కొవ్వలి గ్రామంలో చేపట్టబోయే వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం గురించి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్థాయిలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించాలని దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొటారు అబ్బాయి చౌదరిని మళ్ళీ గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు ,సొసైటీ అధ్యక్షులు కొమ్మిన రాము , సోమేశ్వర రావు , గొల్ల వీరాస్వామి ,పంచాయతీ వార్డు సభ్యులు,గృహ సారథులు ,సచివాలయం కన్వీనర్లు తదీతరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ప్రాణం పోసేది కాంగ్రెస్ పార్టీ



**దెందులూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

అంబేద్కర్ ఆశయాలకు ప్రాణం పోసేది నేషనల్ కాంగ్రెస్ పార్టీ అని దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ముందూరులోని హరిజనవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన దళితుల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత వర్గాల వారికి సమచిత స్థానం కల్పించడంతోపాటు వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన తనయుడు ఆర్ వి చౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లో దళితుల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు చేసింది ఏమీ లేదని రానున్న రోజుల్లో దళిత సామాజిక వర్గంలో ఉన్న నిరుద్యోగుల కోసం సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజల భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీనే భరోసా అని చెప్పారు.

## బైజూస్ సీఈఓ అర్జున్ మోహన్ రాజీనామా

**న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర):**

ఆర్థిక సంక్షోభంలో ఉన్న బైజూస్ కు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. బైజూస్ ఇండియా సీఈఓ అర్జున్ మోహన్ సోమవారం రాజీనామా చేశారు. దీంతో సీఈఓ బాధ్యతలను కంపెనీ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పర్యవేక్షించనున్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థకు సెప్టెంబర్‌లో అర్జున్ మోహన్ సీఈఓగా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం సంస్థ కష్టకాలంలో ఉండగా.. సీఈఓ బాధ్యతల నుంచి అర్జున్ తప్పుకోవడం గమనార్హం. దీంతో నేటి నుంచి రవీంద్రన్ సంస్థ రోజూ వారి కార్యకలాపాలను పర్యవేక్షించనున్నట్లు కంపెనీ పేర్కొంది. రవీంద్రన్ క్యాట్ కోచింగ్ ఇస్తున్న తొలినాళ్లలో అర్జున్ ఆయనకు స్టూడెంట్ కావడం విశేషం. రవీంద్రన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా పనిచేసిన అర్జున్ మోహన్‌కు సంస్థలో మంచి పేరుంది.

## క్షేత్రస్థాయి కేడర్‌కు దిశా నిర్దేశం

- పాల్గొన్న గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు బూత్ ఇన్చార్జులు తదితరులు.
- దిశా నిర్దేశం చేసిన పార్టీ ముఖ్యం నాయకులు

**ఉదయగిరి, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**





ఉదయగిరి మండల కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో సోమ వారం నాడు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు బూత్ ఇన్చార్జిలుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ ,నెల్లూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు తెలుగు దేశం పార్టీకి మాత్రమే ఉందని ప్రతి బూత్ ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల లోపు ఆరుసార్లు అయిన ఓటు అడగాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ని, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, రియాజ్, నల్లి పోగు రాజా, బొజ్జ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ బూత్ లు పై ప్రత్యేక నిఘా పెట్టాలి

- నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు

**ఉదయగిరి, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారాంపురం మండలంలో పలు సమస్య ఆత్మక పోలింగ్ బూత్ లపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి పటిష్టమైన బందోబస్తు నడుమ ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఉదయగిరి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. మండలంలోని బూత్ నెంబర్ -1, 6, 12, 17, 22, 23, 24,25 ( చిన్ననాగంపల్లి , సీతారాంపురం సింగారెడ్డిపల్లి అయ్యవారిపల్లి బసినేనిపల్లి ) తదితర పోలింగ్ బూత్ లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రిగ్గింగ్ కు పాల్పడే అవకాశం ఉందని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అందువలన మండలంలో పైన కనపర్చిన సమస్య ఆత్మక పోలింగ్ బూత్ లపై అధికారులు దృష్టి సారించి పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సంగంలో ఇంటింటా ప్రచారం చేసిన ఆనం

- శ్రీఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు





**సంగం, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం. జనసేన పార్టీ. భారతీయ జనతా పార్టీ. ఉమ్మడి అభ్యర్థి. ఆనం రామనారాయణ రెడ్డిని. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అంటూ. ఆనం. రంగ మయూర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రమైన సంఘంలో ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో రంగ మయూర్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు. కర్నాటి రవీంద్రారెడ్డి. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్. తెలుగుదేశం పార్టీ నాయకులు. శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రచారం భారీగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనం రంగ మయూర్ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డికి ప్రజాదరణ ఎక్కువగా పెరిగిపోతున్నదని ఆయన విజయం తధ్యమని రంగ మయూర్ రెడ్డి తెలిపారు ఎంత మెజారిటీ అనేది చూడాల్సి ఉందని ఆయన తెలిపారు. గతంలో ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా ఆత్మకు నియోజకవర్గం లో ఎంత అభివృద్ధి పనులు చేసింది ఇప్పటికి కళ్ళముందే కనపడుతున్నదని ఆయన తెలిపారు. ఇందుకే స్థానిక ఓటర్లంతా ఆయన వెంట వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మేకపాటి విక్రమ్ రెడ్డి ఆనం కుటుంబాన్ని టూరిస్ట్ పొలిటిషియన్ అని అనడం స్థానిక ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు.

**ఆనం రంగ మయూర్ రెడ్డికి ఘన స్వాగతం..**

సంఘంలో మొట్టమొదటిసారిగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆనం రంగ మయూరి రెడ్డికి స్థానిక తెలుగుదేశం పార్టీ. జనసేన పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానాలు చేయడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి సత్రం బడి సెంటర్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి చోట ఓటర్లు ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు. మెట్టుపూరు వాసుదేవర్ రెడ్డి. తలుపురీరు పాడు సర్పంచ్ షేక్ బాబు. ఆలయం మాజీ చైర్మన్ గిరిబాబు. జనసేన పార్టీ మండల నాయకులు ఆనందరావు. తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందో బేరీజు వేసుకొని ఓట్లు వేయండి





- అభివృద్ధి,సంక్షేమం రెండూ కావాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలి : చేజర్ల

**ఉదయగిరి, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలంలోని టీటీడీ కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు బయ్యన్న అధ్యక్షతన సోమవారం నాడు గ్రామ స్థాయి నాయకులకు బూత్ ఇన్చార్జిలకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గం అని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొట్ట మొదటిగా బిసి వర్గాల వ్యక్తులను ఏం ఎల్ ఏ లుగా ఈ నియోజకవర్గం నుండే ఎన్నుకోబడ్డారు .అంతటి రాజకీయ చైతన్యం కలిగిన ఈ నియోజకవర్గ ప్రజలు, నేడు పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వం కు,గతంలో పరిపాలించిన టిడిపి ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని గుర్తించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. గతంలో టిడిపి హయాంలో గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. అయితే నేడు వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ కూడా మీ గ్రామాల్లో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు వెయ్యాలి అని కోరారు. బిజెపి, జనసేన మద్దతు తో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా నెల్లూరు పార్లమెంట్ కు పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను , ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ ను ఇద్దరు కూడా సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ఉన్నారు. అటువంటివారిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కూడా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి చెంచలబాబు యాదవ్,రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సునీల్,కాకర్ల వెంకట్, రియజ్, నల్లి పోగు రాజా, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా నైపుణ్యాభివృద్ధి కుట్టు శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం












**పిఠాపురం/యు.కొత్తపల్లి, మార్చి 15 (శ్రీచక్ర) :**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు. కొత్తపల్లి మండలం, కాకినాడ సెజ్ ప్రాంతంలో, ఏప్రిల్ 15, 2024 అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్స్ కె. నిత్యానంద రెడ్డి, మరియు పి. శరత్ చంద్ర రెడ్డి, ఆదేశాల మేరకు సెజ్ ప్రాంత గ్రామాలను విద్య, వైద్య, మరియు మౌలిక సదుపాయాల కల్పనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. ఇందులో భాగంగా యువత మరియు మహిళల సాధికారతకు ప్రాధాన్యం కల్పిస్తూ, అరబిందో ఫార్మా ఫౌండేషన్, కాకినాడ సెజ్ ప్రాంతంలో రెండు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ ఈరోజు అనగా సోమవారం మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రం(డబ్ల్యు ఎస్ డి సి) ద్వారా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళా అభ్యర్థులకు ధర్మారావు, మేనేజర్ కెనరా బ్యాంక్ మరియు డి సుధాకర్, జనరల్ మేనేజర్ (అరబిందో ఫార్మా ఫౌండేషన్)చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ, "అరబిందో ఫార్మా ఫౌండేషన్ స్థానిక మహిళా నైపుణ్య అభివృద్ధి కేంద్రం ద్వారా మహిళలకు తగిన నైపుణ్యాన్ని అందించే ఉదేశ్యంతో కుట్టుపని, చీర పెయింటింగ్, డిజైనర్ బ్లౌజ్‌లు కుట్టడం మొదలైన వాటిలో శిక్షణను ఇచ్చి వారి ఆర్థిక స్వాతంత్ర్యానికి, సమాజంలో స్వతంత్రులుగా ఎదగడానికి, స్వావలంబన కలిగి, స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి సేవలు ఎంతైనా శ్లాఘనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఎటువంటి సౌకర్యాలు లేని తమకు అన్ని సౌకర్యాలు కల్పించి, నిపుణులైన శిక్షకులచే ఎంతో నాణ్యమైన శిక్షణను అందించి, తమలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన అరబిందో ఫౌండేషన్ వారికి ఈ సందర్భంగా మహిళలు తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో నిరంతరం ఉంటా!

- ఎన్డీయే కూటమి అభ్యర్థి సుభాష్.
- ద్రాక్షారామంలో ఎన్డీఏ కూటమి పార్టీ కార్యాలయం ప్రారంభం.
- బారీగా తరలివచ్చిన ఉమ్మడి పార్టీల శ్రేణులు.

**రామచంద్రపురం, మార్చి 15 (శ్రీచక్ర) :**





ఇకమీదట నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని రామచంద్రపురం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో ఎన్డీఏ కూటమి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ హిందూ సాంప్రదాయ పద్దతిలో పురోహితులతో వేద మంతాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజవర్గ నలుమూలల నుంచి వేలాదిమంది ఎన్డీఏ కూటమి శ్రేణులు బారీస్థాయిలో తరలివచ్చారు. దీంతో ఇక్కడ కు తరలివచ్చిన వారందరికీ విందుబోజనాలు ఏర్పాటు చేశారు.

# నూతన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావును ఘనంగా సన్మానించిన ఆకుపాటి మిత్రబృందం



**పామూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు నేతృత్వంలో నూతనంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన కోటపాటి జనార్ధనరావు రావుని పామూరు పట్టణంలోని పువ్వాడి ఫంక్షన్ హాల్ నందు మండల పార్టీ అధ్యక్షతన ఎర్పాటు చేసిన సన్మాన సభలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిరుకట్టు నాయబ్, రసూల్ ఆవుల నారాయణ, నక్క తిరుపతయ్య, షేక్ చాంద్ బాషా, బ్రహ్మానాయుడు, బాలు, రవి, లక్ష్మయ్య తదితర ఆకుపాటి మిత్రబృదం పాల్గొన్నారు.

# మానం వారి నాగర్వమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో సోమవారం మానం రవికుమార్ కుటుంబ సభ్యులు సోమవారం నాగర్వమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానం నరసింహారావు, మానం మాల్యాద్రి, మానం మాధవ, చెనికల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, మాజీ ఉప సర్పంచ్ అద్దంకి బాలనాగయ్య, మల్లికార్జున, కోటయ్య, కొండయ్య, మానం మల్లికార్జునరావు, చెనికల పుల్లయ్య, చెనికల మాల కొండయ్య (వెంగమాంబ ఆటో ఫైనాన్స్ ఒంగోలు) మిరియం గురవయ్య, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, నాగర్వమ్మ భక్తులు భారీ సంఖ్యలో కొలుపుల్లో పాల్గొన్నారు.

# కోలంక మొగలిపాలెం గ్రామాల్లో 19 మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు!

- ఎన్నికల సంఘం నిబంధనలే కారణమన్న వాలంటీర్లు

**కాజులూరు, మార్చి 15 (శ్రీచక్ర) :**





త్వరలో ఎన్నికల జరగనున్న తరుణంలో రాష్టంలో వాలంటీర్లను ఎన్నికల సంఘం నిబంధనలుతో వారిని విదులనుండి తప్పించ డంతో విదిలేని పరిస్థితిలో మూకు మ్మడి రాజీనామాలకు సిద్ద మయ్యారు. ఈమేరకు కాజులూరు మండలం కోలంక , బందనపూడి గ్రామ పంచాయతీ పరిదిలో గల మొగలిపాలెం పలువురు వాలంటీర్లు రాజీనామాలకు సిద్దమై ఈరెండు సచివాలయాల పరిదిలో సుమారు 19 మంది వాలంటీర్లు తమ రాజీనామా లను ఆయాసచివాలయాల్లో సంబంధిత అదికారులకు అందజేశారు.కోలంక గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సేవలను నిలిపివేయడంతోనే తాము రాజీనామా చేస్తున్నట్లు వాలంటీర్లు తెలపగా ,మొగలిపాలెంలో వాలంటీర్లు మాత్రం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలుతోపాటు కాకినాడ రూరల్ నియోజకవర్గం లో వాలంటీర్లపై కూటమి అభ్యర్థి ప్రవర్తించిన తీరును నిరసిస్తూ ముగ్గురు రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. కాగా కోలంక గ్రామంలో రాజీనామా చేసినవారిలో వాలంటీర్లు పంపన మధు, కేదాసి నాని ,రాయికొండ, గుబ్బల సతీష్, రాయుడు శివ, లంక రమేష్, గుబ్బల స్వామి, కంచపు అరవింద్, జొన్నలగడ్డ రాజకుమార్, పచ్చిపాల సుమంత్, శీలం కిరణ్, సలాది సునీల్, మోర్త శాంతి కుమారి మేడిశెట్టి తనుకులమ్మ గుబ్బల దేవి శీలం దేవి పంపన దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 15(శ్రీచక్ర) :**

టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి సోదరుడు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోములవారి పల్లె పంచాయతీ 2,3,4 వార్డుల నందు ఇంటింటికీ తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చడిపిరాళ్ళ భూపేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, మహమ్మద్ గౌస్, మునీర్, బద్వేలి వాసు స్థానిక నాయకులు సోములవారి పల్లె మాజీ సర్పంచ్ సాంబ శివుడు, బాలయ్య, రాముడు, అమ్మనమ్మ, నాగేశ్వర్ రావు, రాఘవేంద్ర, బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి, పూల ఖాజా, హనుమంత్ రెడ్డి, చలమయ్య, కుమార్, శ్రీను, రామచంద్రా రెడ్డి, ప్రసాద్, గంగాధర్, చిన్నా, ఖాసిం, కాలే, డీలర్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డ్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డ్ నందు ఇటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేశ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సతీమణి జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగా శివ కల్యాణి, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కుమారి, తెదేపా పట్టణ అధ్యక్షురాలు బోగాల లక్ష్మినారాయణమ్మ, లక్ష్మి, అలవేలు, శైలజ, అంజనమ్మ, భానుమతి, భారతి, వెంకట సుబ్బమ్మ, సుశీల, సుహాసిని, హాసీనా, స్థానిక నాయకులు ధనియాల రాఘవ రెడ్డి, పోలుక భాస్కర్ రెడ్డి, పోలుక శేఖర్ రెడ్డి, మండాది మునిరెడ్డి, మండాది మునిశేఖర్ రెడ్డి, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాణ్యం నాగముని రెడ్డి, ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, గంగుల రాజేశ్వర్ రెడ్డి, బయపు రెడ్డి సూర్య నరసింహ రెడ్డి, గురు భాస్కర్ రెడ్డి, బయపురెడ్డి సునీల్ కుమార్ రెడ్డి, గంగుల పృథ్వి రెడ్డి, బయపు రెడ్డి కార్తీక, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని 101 టెంకాయ కొట్టి ముక్కు తీర్చుకున్న

- వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 15, (శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వుండాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు స్థానిక గోపవరం పంచాయతీలోని మల్లెలమ్మ దేవస్థానం నందు 101 టెంకాయలతో పూజ నిర్వహించారు. అనంతరం వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయనపై రాయితో దాడి చేసిన నేపథ్యంలో ఆయనకు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఆరోగ్యంగా ఉండాలని ఈ పూజ నిర్వహించామన్నారు. ప్రజాభిమానం, దేవుని దయ ఆయన మీద వుండటం వలనే ఆయనకు పెను ప్రమాదం తప్పిందన్నారు.

## జగన్ పాలన మీకు మంచి అనిపిస్తే ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

జగన్ పాలన మీకు మంచి అనిపిస్తే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గోపవరం పంచాయతీ ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని గోపవరం గ్రామపంచాయతీలోని ద్వారకా నగర్, కాల్వకట్ట వీధి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపవరం గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సుస్వాగతం పలికారు. ద్వారకా నగర్, కాల్వకట్ట ప్రాంతాలలో ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రొద్దుటూరు తాను చేసిన అభివృద్ధిని వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరిస్తూ ప్రతి ఒక్క ఓటరుని ఎమ్మెల్యేగా తనకు మరొకసారి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ కేశవ, ఎంపిటిసి దస్తగిరి రెడ్డి, సర్పంచ్ మోష, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మేరీ ఆదినారాయణ రెడ్డి, మధు, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర) :**

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవరోజు సోమవారం స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ సర్కిల్ నందు వాటర్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో లాంగ్ బ్రాంచ్, షార్ట్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, డిఫ్యుసర్ బ్రాంచ్, ట్రిపుల్ పర్పస్ నాజల్, పొగనిండిన ప్రదేశాలలో వాడే రివాల్వింగ్ బ్రాంచ్, ఫోం బ్రాంచ్ మొదలగు పరికరాలు పనిచేయు విధానం వాటర్ డెమో ద్వారా చూపించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

- సిఎం ఆదేశాలతో మంత్రి తుమ్మల వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, శనగ, జొన్నల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## క్రికెట్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసుల దాడి

- ఇద్దరి అరెస్ట్..2కోట్లకు పైగా నగదు స్వాధీనం

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు . శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో రైడ్ చేయగా ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి సీజ్ చేశారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన రామాంజనేయులని చెప్పారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

## తనిఖీల్లో మొత్తం 4 వేల 650 కోట్ల స్వాధీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

భారత దేశ చరిత్రలోనే 2024 ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా ఈసీ లెక్కలు చెబుతున్నాయి.. దేశంలో ఇప్పటి వరకు ఫస్ట్ ఫేస్ పోలింగ్ ప్రారంభమే కాలేదు.. అప్పుడే అక్షరాల 4 వేల 650 కోట్ల రూపాయల విలువైన సొత్తును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకున్నది. ఎన్నికల సంఘం అధికారులకే షాకింగ్ గా ఉంది.. ఎందుకంటే.. 2019 ఎన్నికల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ 3 వేల 500 కోట్లుగానే ఉంది.. 2024లో మాత్రం ఇంకా పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు లేకుండా దొరకటం అనేది దేశ రాజకీయాలను షాకింగ్ కు గురి చేస్తున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు మార్చి 1 నుంచి ఏప్రిల్ 13 2024 వరకు లభ్యమైన డేటా 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకముందే 4 వేల 650 కోట్ల విలువైన సొత్తు.. లెక్కాపత్రాలు లేకుండా దొరకటం అనేది దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది.

## జగన్‌పై దాడి పోలీసుల వైఫల్యం

- భద్రతా లోపాలే ఇందుకు కారణం
- పోలీస్ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ చేయాలి
- జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్

**అమరావతి, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

సిఎం జగన్‌పై రాయి దాడి జరగడానికి అధికారుల భద్రతా లోపమే కారణమని.. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆ ఘటనకు బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయించడం సరికాదని పవన్ అన్నారు. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటనపైన విచారణను పోలీసులతోనే చేయించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుబట్టారు. గతంలో జగన్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా పరదాలు కట్టి వెళ్లేవారని.. చెట్లు కూడా కొట్టేసేవారని అన్నారు. అంతటి థ్రెట్ ఉన్న జగన్.. ఏ ఉద్దేశంతో విజయవాడ సిటీలో కరెంటు లేనప్పుడు చీకట్లో యాత్ర చేశారని ప్రశ్నించారు. అక్కడ పరదాలు కట్టడం, చెట్లూ ఎందుకు కొట్టలేదని ప్రశ్నించారు. ఈ దాడి విషయంలో డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించి ముందు విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీద గులక రాయితో దాడి విషయంలో బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా? వివిఐపి కేటగిరీలో ఉన్నారనే కదా సదరు పాలకుడు ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళినా పరదాలు కట్టి... చెట్లు కొట్టేసేవారు. అన్నీ పట్టపగలే నిర్వహించారు కదా. మరి ఏ ఉద్దేశంతో విజయవాడ నగరంలో విద్యుత్ కూడా నిలిపివేసి చీకట్లో యాత్ర చేయించారు? పరదాలూ కట్టలేదు... చెట్లూ కొట్టలేదన్నారు. ఈ దాడి విషయంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి బాస్ అయిన డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించీ విచారణ చేయించాలి. వాళ్ళు తీసుకున్న భద్రత చర్యల్లో లోపాలు ఏమిటి? ఇంటెలిజెన్స్ వైఫల్యం ఏమిటనేది తేలాలి. ముందుగా సదరు అధికారులను బదిలీ చేసి, సచ్ఛీలత కలిగిన అధికారులకు విచారణ బాధ్యత అప్పగిస్తేనే గులక రాయి విసిరిన చేయి... ఆ చేయి వెనక ఉన్నదెవరో బయటపడుతుంది. సూత్రధారులు, పాత్రధారులెవరో తేలుతుంది. ఆంధ్రప్రదేశ్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పర్యటించి ఎన్నికల సభలో పాల్గొన్నప్పుడే సెక్యూరిటీపరమైన లోపాలు వెల్లడయ్యాయి అనే విషయాన్ని కూడా ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. ఇలాంటి అధికారులు ఉంటే- గౌరవ ప్రధానమంత్రి గారు మరోసారి పర్యటించినప్పుడూ ఇంతే నిర్లక్ష్యం ప్రదర్శిస్తారు. వీళ్లతో ఎన్నికలు ఎలా పారదర్శకంగా నిర్వహించగలరు? ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టిపెట్టాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు.

## సీతారామ కళ్యాణం ప్రత్యేక్షప్రసారానికి అనుమతించండి

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (శ్రీచక్ర):**

భద్రాద్రి సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల సంఘం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మూడోసారి లేఖ రాశారు. సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. 40 ఏళ్లుగా కల్యాణ మహోత్సవం ప్రత్యక్షప్రసారం జరుగుతోందని చెబుతూ.. ఆలయ విశిష్టత, సంప్రదాయాలను లేఖలో వివరించారు. ఈ నెల 17న సీతారాముల కల్యాణం, 18న మహాపట్టాభిషేకం వైభవోపేతంగా నిర్వహించనున్నారు.

# అమర్‌సింగ్ చంకీలకు మంచి స్పందన



ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల 27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన సంగతి తెలిసిందే! ఆయన జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల'చిత్రాన్ని తెరకెక్కించారు. ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటుడు దిల్జిత్ దొసాంజ్, పరిణీతి చోప్రాప్రధాన పాత్రధారులు. ఏప్రిల్ 12న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం విశేష ఆదరణ పొందుతోంది. ఈ చిత్రంలో ఆమె పోషించిన అమర్‌జోత్ కౌర్ పాత్రకు వస్తున్న స్పందన గురించి పరిణీతి స్పందించారు. అమర్ సింగ్ చంకీల' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఆనందంతో కన్నీళ్లు ఆగడం లేదు. పరిణీతి ఈజ్ బ్యాక్.. అనే మాటలు చాలా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇంత స్పందన నేను ఊహించలేదు. అవును.. నేను తిరిగొచ్చేశా. ఎక్కడికీ వెళ్లను. సినీ ప్రేమికులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మనసు నిండిపోయింది' ప్రియాంక చోప్రా సోదరిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నటి పరిణీతి చోప్రా 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'శుద్ధ్ దేశీ రొమాన్స్' , 'ఇషక్ జాదే', 'దావత్ ఏ ఇష్క్', 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా నటించి అలరించారు. ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్దాను గతేడాది ఆమె వివాహం చేసుకొన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతారని అంతా భావించారు. కానీ తాజా పోస్ట్‌తో ఆ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టారు.

## 18న వస్తోన్న పొట్టేల్ సినిమా




మల్లేశం, వకీల్‌సాబ్, మ్యాస్ట్రో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, పాటలు తెగ ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా టీజర్‌ను శ్రీరామ నవమి కానుకగా ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.




# ద్రాక్షారామంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సుభాష్ ఎన్నికల ప్రచారం!









- బారీగా తరలివచ్చిన ఆపార్టీల శ్రేణులు
- ఆర్టీసీ బస్సులోనూ ఓటర్ల మద్దతు కోరిన సుభాష్ కురుపూరు, వెలంపాలెంలో ఇంటింటికి ప్రచారం

**రామచంద్రపురం, మార్చి 15 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎన్డీయే కూటమి అభ్యర్థి సోమవారం ఆయాపార్టీల శ్రేణులతో ద్రాక్షారామ పరిచయ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం రథంపై ప్రచారం చేసారు. ఈసందర్భంగా అభ్యర్థి సుభాష్ ప్రచారం రథంపై పురవీధుల్లో తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ద్రాక్షారామంలో అభ్యర్థి సుభాష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి బారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అదేవిధంగా వెలంపాలెం, కురుపూరు,ద్రాక్షారామంలో ఒకటి, నాలుగు, ఎనిమిది, పది వార్డులో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకుని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలింపిచాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా ద్రాక్షారామంలో బోస్ బోమ్మ సెంటర్ నందు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులోకి అభ్యర్థి సుభాష్ వెళ్ళి అక్కడ కూడా ప్రయాణికుల్ని కలిసి ఎన్డీయే కూటమి తరపున పోటీ లో ఉన్న అభ్యర్థులకు మద్దతు గా ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈయన

# వేడుకగా శంకర్ కుమార్తె వివాహం







ప్రముఖ దర్శకుడు శంకర్ పెద్ద కుమార్తె ఐశ్వర్య వివాహం వేడుకగా జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్ కార్తీక్ తో సోమవారం ఉదయం ఆమె ఏడడుగులు వేశారు. చెన్నైలో ప్రముఖ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో ఇరు కుటుంబాలు, సినీ ప్రముఖులు సందడి చేశారు. కమల్‌హాసన్, రజనీకాంత్, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు, సూర్య, కార్తి, నరేశ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కొత్త జంటకు నెటిజన్లు అభినందనలు తెలుపుతున్నారు. వైద్యురాలైన ఐశ్వర్యకు ఇది రెండో వివాహం. 2021లో క్రికెటర్ రోహిత్‌తో ఆమె వివాహం జరిగింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. రోహిత్‌పై వచ్చిన పలు ఆరోపణల కారణంగానే ఆమె విడిపోయినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగింది. తరుణ్ కార్తీక్.. శంకర్ సినిమాలకూ సహాయ దర్శకుడిగా పని చేస్తున్నారు. శంకర్ ప్రస్తుతం రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నారు. కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' జూన్‌లో విడుదల కానుంది. రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**